ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.08.04.2025 సమయం. 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ దిల్ సుఖ్ నగర్ లో 2013లో జరిగిన జంట పేలుళ్ల కేసులో NIA కోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ హై కోర్టు ఈ రోజు సమర్థించింది.
2. రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతి లేకుండా పనులు నిర్వహించడానికి నూతనంగా స్లాట్ బుక్కింగ్ విధానాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.
3. పిఎమ్ ముద్రాయోజన పథకాన్ని లక్షలాది మంది లబ్దిదారులు ఉపయోగించుకొని తమ కలలను నిజం చేసుకున్నారని, సాధికారత పొందారని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు.
4. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు రెండు నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

BOMB BLAST

హైదరాబాద్ దిల్ సుఖ్ నగర్ లో 2013లో జరిగిన జంట పేలుళ్ల కేసులో హై కోర్టు ఈ రోజు తీర్పు వెలువరించింది. ఈ కేసులోని ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష ఖరారు చేసింది. దోషులు అసుదుల్లా అక్తర్, జియా ఉర్ రెహ్మాన్, మొహ్మద్ తెహసీన్ అక్తర్ హసన్, మొహ్మద్ యాసిన్ భత్కల్, ఐజాజ్ షేక్ సమర్ అర్మాన్ లకు జాతీయ దర్యాప్తు సంస్థ- NIA కోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం సరైనదేనని పేర్కొంది. ఐదుగురు నిందితులకు 2016లో ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్షను విధించగా, ఎన్ఐఏ కోర్టు తీర్పును రద్దు చేయాలని వారంతా హైకోర్టుకు అప్పీల్కు వెళ్లారు. ఆ ఐదుగురు నిందితులు చేసిన అప్పీళ్లను హైకోర్టు తిరస్కరించింది. ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది. నిందితులు అంతా ప్రస్తుతం పలు జైళ్లలో శిక్ష అనుభవిస్తున్నారు. కాగా ఈ దాడుల ప్రధాన సూత్రధారుడు రియాజ్ భత్కల్ అలియాస్ మొహ్మద్ రియాజ్ ఇంకా పరారీలోనే ఉన్నాడు. బాంబు పేలుడు సూత్రధారుల్లో మరొక కీలక వ్యక్తి ఇండియన్ ముజాహిదిన్ ఉగ్రవాది – సయ్యద్ ముక్బల్ అనారోగ్యం కారణంగా గత ఏడాది గాంధీ ఆసుపత్రిలో మరణించాడు.

MIDDAY

KISHAN REDDY

కాగా, బాంబు పేలుళ్ల కేసులో దోషులు ఐదుగురికి తెలంగాణ హైకోర్టు మరణ శిక్ష విధించడం పట్ల కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కోర్టు తీర్పు - ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గట్టి సందేశమిచ్చిందని, ప్రజాస్వామ్యంలో ఉగ్రవాదానికి స్థానం లేదన్న విషయాన్ని రుజువు చేసిందని అన్నారు.

PN

REGISTRATION

రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతి, లంచగొండితనం లేకుండా పనులు నిర్వహించడానికి కొత్తగా స్లాట్ బుక్కింగ్ విధానాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ కొత్త విధానం ప్రయోగ ప్రాతిపదికన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రేపటి నుంచి ప్రారంభిస్తారని తెలిపారు. దీనివల్ల ప్రజలు తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను 10 నుంచి 15 నిమిషాల సమయంలో పూర్తి చేసుకోగలగుతారని చెప్పారు. తెలంగాణ డాట్ గవ్ డాట్ ఇన్ అనే వెబ్ సైట్ లో తమ అనుకూలమైన స్లాట్ ను బుక్ చేసుకోవచ్చని, నేరుగా స్లాట్ ను బుక్ చేసుకోదలిచిన వారు సాయంత్రం 5 నుంచి 6 గంటల సమయంలోపు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. పని భారాన్ని సమతుల్యం చేసేందుకు చంపాపేట్, సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ప్రాంతాలను కలిపే ప్రక్రియ కూడా కొనసాగుతోందని మంత్రి వివరించారు.

PN

PM – MUDRA

ఆశావహ యువ పారిశ్రామికవేత్తలకు రుణాలిచ్చి ప్రోత్సహించి, వారి ఎదుగుదలకు అవకాశం కల్పించడంపైనే తమ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోది పునరుద్ఘటించారు. ఒక సోషల్ మీడియా పోస్ట్ లో మోది – పిఎమ్ ముద్రా యోజన పథకం 10వ వార్షికోత్సవం సందర్భంగా ఈ పథకాన్ని గురించి వివరిస్తూ... లక్షలాది మంది ప్రజలు ఈ పథకాన్ని ఉపయోగించుకొని తమ కలలను నిజం చేసుకున్నారని, సాధికారత పొందారని అన్నారు. లబ్ధిదారుల్లో ఎక్కువమంది ఎస్.సి, ఎస్.టి. ఓబిసి సామాజిక వర్గాలకు చెందినవారున్నారని తెలిపారు. ప్రధానమంత్రి తన నివాసంలో ముద్రా యోజన లబ్ధిదారులతో ముచ్చటిస్తూ... ఈ పథకం కింద అనేక మంది తమ వృత్తి నైపుణ్యాలను రుజువు చేసుకొనే అవకాశం కల్గిందన్నారు.

(పి.ఎమ్ బైట్)

తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది లక్షల మందికి పైగా లబ్దిదారులకు 10 వేల కోట్ల రూపాయలకు పైగా రుణాలు అందించడం జరిగిందన్నారు. ఈ పథకం వల్ల లబ్ది పొందిన హైదరాబాద్ - గాంధీనగర్ కు చెందిన గోవిందరాజు మాట్లాడుతూ... టైల్స్ వ్యాపారం చేస్తున్న తాను, మరికొంతమందికి ఉపాధి కల్పించగలిగానని చెప్పారు.

అలాగే హైదరాబాద్ కు చెందిన ఉపేంద్ర – తాను పథకం కింద రుణం పొంది, బేకరీని నెలకొల్పి, మరికొంత మందికి ఉపాధి కల్పిస్తున్నానని చెప్పారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన మహిళా లబ్దిదారు నాయని స్వరూప ఈ పథకం కింద రుణం పొందినందుకు ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

(బైట్స్ లబ్దిదారులు)

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

POSHAN PAKHWADA

ప్రజల్లో పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం చేసిన కృషిని తెలియజేస్తూ మహిళా, శిశు, సంక్షేమ శాఖ ఈరోజు నుండి పోషణ్ పక్వాడా 7వ సంచిక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ పోషణ్ అభియాన్ కార్యక్రమం – గర్భిణులు, పాలిచ్చే తల్లులు, కౌమార దశలో ఉన్న బాలికలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

NSD

పోషణ పక్వాడా - నల్గొండ

నల్గొండ జిల్లాలో ఈరోజు నుండి పది రోజుల పాటు పోషణ్ పక్వాడా  కార్యక్రమం నిర్వహిస్తారని, ఇందులో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్య జాగ్రత్తలపై గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు అవగాహన కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ చెప్పారు. కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. .రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలని, జిల్లాలో తాగునీటికి ఎక్కడ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పిటిసి నల్గొండ

ములుగు - వర్షాలు

ములుగు జిల్లాలో నిన్న కురిసిన అకాల వడగండ్ల వానకు వరి పంట పూర్తిగా దెబ్బతింది. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ సంపత్ రావు ఏజెన్సీలో పర్యటించి క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. (బైట్)

పిటిసి ములుగు

WEATHER

రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు రెండు నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. వచ్చే రెండు రోజుల్లో పలు జిల్లాల్లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని

పేర్కొంది. అలాగే రానున్న వారం రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురియవచ్చని తెలిపింది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో ఒకటి రెండు చోట్ల వర్షం పడింది. నిన్న నిజామాబాద్ లో 42.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

PN

కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు తాగి నిన్న అస్వస్థతకు గురై, బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఈ ఘటనపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎక్సైజ్ శాఖ అధికారులను కోరారు.

పిటిసి కామారెడ్డి

IPL CRICKET

ఐపిఎల్ క్రికెట్ లో భాగంగా – కోల్ కత్తా ఈడెన్ గార్డెన్స్ లో లక్నో సూపర్ జైంట్స్ – కోల్ కత్తా నైట్ రైడర్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జైంట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. తర్వాత 239 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్ కత్తా నైట్ రైడర్స్ కడపటి వర్తాలు అందేసరికి 6 ఓవర్లలో 2 వికెట్ నష్టానికి 91 పరుగులు చేసింది.

NSD

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రాత్రి 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.